01ATP11F_01ATP11F.qxd 11-07-2023 PM 11:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 12 జూలై 2023 పేజీలు : 04

అంగన్‌వాడి కేంద్రాల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, సమావేశంలో పాల్గొన్న ఐసిడిఎస్ పిడి, సిబ్బంది

అనంతపురం కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా వున్న ఐసిడిఎస్ 11 ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ మరియు సంబంధిత అధికారులు, సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ద్వారా అందుతున్న సేవలపై మంగళవారం జిలా ్ల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు అంశాలపై చర్చించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లాలో ఐసిడిఎస్, అనుబంధ విభాగాల్లో ఖాళీగా వున్న ఉద్యోగాల భర్తీ గురించి జిల్లా ప్రాజెక్ ్ట కార్యాలయంలో అవసరమైన సిబ్బంది నియామకాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రగతి, అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు, నమోదు, నాడు – నేడు కింద అంగన్‌వాడి భవన నిర్మాణ స్థితిగతులపై ఆరా తీశారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాల మరమ్మతుల గురించి అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం సమీక్షిస్తున్న అధికారులు, సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, బ్లాక్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లు తప్పనిసరిగా అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి పిల్లల హాజరు పట్టిక, న్యూ ట్రీషియన్ పంపని రికార్డుల పరిశీలన, తదితర అంశాలను సంబంధిత యాప్‌లో నిర్దేశించిన సమయంలో ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. పోషణ ఆహారం పంపిణీ విషయంలో తనకు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాగే తాను కూడా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించినప్పుడు కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇదివరకే తాను అనేక సూచనలు ఆదేశాలు చేసినప్పటికి పనితీరులో మారు ్ప కనిపించలేదని జిల్లా కలెక్టర్ అసహనాన్ని కనబరిచారు. ఇకపై ప్రతి వారం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని అందువల్ల మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా జూలై 30 నాటికి జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో పెండింగ్‌లో వున్న మరమ్మతుల పనులు నాడు – నేడు పనులు పూర్తి అయ్యే విధంగా సంబంధిత సిడిపిఒలు కృషి చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లోని పిల్లల హాజరు పెరిగే విధంగా ఆయా కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. బడి బయట వున్న పిల్లలు వంద శాతం బడిలోకి చేర్పించాలని, అలాగే పాఠశాలలు, కళాశాలల్లో కూడా చదివే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా పోలీసులు విధిగా అంగన్‌వాడి కేంద్రాల్లో తనిఖీ చేసే రిపోర్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత సిడిపిఒలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్‌వాడి కేంద్రాలకు గుత్తేదారుల ద్వారా సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు నాణ్యత సరిగా లేకపోతే వెంటనే స్టాకును వెనక్కి పంపాలని అలాగే గుత్తేదారులకు ఫెనాల్టీలు విధిస్తూ నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి నెలా సిడిపిఒలు ఐసిడిఎస్ బ్లాక్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ల పనితీరుపై సమీక్ష సమావేశాలు నిర్వహించి తనకు నివేదికను సమర్పించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవిని ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణకే పరిమితం కాకుండా బాల్య వివాహాల నియంత్రణ, పిల్లలపై ఆకృత్యాల నివారణ తదితర అంశాలపై దృష్టిని సారించి మహిళా పోలీసులు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో క్రమం తప్పకుండా పాఠశాలలు, కళాశాలల్లో నిరంతరంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కనేకల్లు, ఉరవకొండ, గుత్తి ప్రాజెక్ట్‌ల్లో అన్ని అంశాల్లో వెనుకబడినట్లు గుర్తించడం జరిగిందని ఇకపై ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సిబ్బంది తమ విధుల పట్ల చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి, సిడిపిఒలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బ్లాక్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ల సిబ్బంది, డిసిపిఒ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

36 గంటల నిరసన సక్సెస్

- ముగిసిన అంగన్‌వాడీల నిరసన
- నడిరోడ్డు వంట వార్పు రోడ్డు మీద భోజనాలు
- సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల మద్దతు

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం నేత రామ్‌భూపాల్, హాజరైన మహిళలు

అనంతపురం, జూలై 11 ప్రభాతవార్త బ్యూరో

అపరిస్కృతంగావున్న సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 36 గంటల నిరసన విజయవంతమైంది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు నిరసన సాగింది. రెండు రోజుల రోడ్డు మీద భోజనాలు రాత్రి కూడా కలెక్టరేట్ ఎదుట వందలాది మంది అంగన్‌వాడీలు నిద్రించారు. వంటావార్పు కూడా అక్కడే చేసుకుని తింటూ సాగిన ఈ నిరసన కార్యక్రమం మంగళవారం ముగిసింది. వేతన పెంపు, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో చేపట్టిన ఈ నిరసనకు సిపిఎం, సిఐటియు, ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, కెవిపిఎస్, ఆవాజ్ తదితర ప్రజా సంఘాలు పెద్ద ఎత్తునమద్దతు తెలిపాయి. రెండో రోజు అయిన మంగళవారం రోజు మోకాళ్లపై నిలబడి అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేసిన నినాదాలు హోరెత్తాయి. ముగింపు సందర్భంలో జిల్లా కలెక్టర్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్నవి క్యాస్టు పాలిటిక్స్ అన్నారు. ప్రజలకు కావాల్సింది క్లాస్ పాలిటిక్స్ అని చెప్పారు. మహిళలకు పెద్ద ఎత్తున ఆదుకుంటున్నట్లు ప్రభుత్వం చెబుతోందని గుర్తు చేశారు. అయితే ఇక్కడ రెండు రోజులుగా నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలు మహిళలు కాదా అని ప్రశ్నించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ.. 2019 ఎన్నికలకు ముందే 2018లో అంగన్‌వాడీల వేతనాలు పెంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీనిచ్చియున్నారన్నారు. అయితే ఇప్పటికీ వారి వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా అధ ్యక్ష, కార్యదర్శిలు నాగమణి, నాగేంద్రకుమార్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శకుతల, ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శిచంద్రశేఖర్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి క ృష్ణమూర్తి, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, కెవిపిఎస్‌రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప , సిఐటియు నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మినీ కిట్లు పక్కదారి

- కదిరి డివిజన్‌లో దర్జాగా పక్కదారి - రాజకీయ నాయకుల సిఫార్సులకే పెద్ద పీట
- చిన్న సన్నకారు రైతుల నోట్లో దుమ్ము.. - వ్యవసాయ అధికారులపై సర్వత్రా విమర్శలు

కదిరి టౌన్, జూలై 11 ప్రభాతవార్త

ఎవరు ప్రశ్నిస్తారో.. చేసిన తప్పులకు సహకరిస్తారో.. అలాంటి వారిని వ్యవసాయ అధికారులు ముందే పసిగడతారు. గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మరీ వారికి సకల మర్యాదలు చేస్తారు. అందులో భాగంగానే ప్రభుత్వం దృఢ సంకల్పంతో చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా మినీ కిట్లను అందజేయాలన్న ఆదేశాలను తుంగలో తొక్కి రాజకీయ నాయకుల సిఫార్సులు ఉన్న వారికే అందజేశారు. పక్కా ప్రణాళికతో ముందస్తుగా జాబితాను తయారు చేసి వ్యవసాయ అధికారులకు అందజేశారు. దీంతో గుట్టు చప్పుడు కాకుండా అధికారులు ఆర్‌బికెలో వేలి ముద్రలు వేయించుకుని మండల వ్యవసాయ కార్యాలయాల్లో మినీ కిట్లు పంపిణీ చేసినట్లు సమాచారం. కదిరి డివిజన్‌లో 1500 మినీ కిట్లు కేటాయించగా దాదాపు రాజకీయ నాయకులు సిఫార్సు చేసిన వారికే అందజేశారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్‌బికెలో రైతుల వద్ద బయోమెట్రిక్ వేయించుకుని వారికి అందజేయకుండా రాజకీయ నాయకులు అదికారులకు అందజేఇన జాబితా మేరకు మినీ కిట్లు పంపిణీ చేశారన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. దీంతో చిన్న, సన్నకారు రైతుల నోట్లో దుమ్ముకొట్టారు.

ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి :

ప్రభుత్వనిబంధనలను తుంగలో తొక్కి వ్యవసాయ అధికారులు అర్హత కలిగిన రైతులకు మినీకిట్లు అందజేయకుండా సిఫార్సు ఉన్నవారికే అందజేశారన్న ఆరోపణలు డివిజన్ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. అర్హత కలిగిన రైతులు వేరుశనగ మినీ కిట్ల కోసం వ్యవసాయ కార్యాలయం, ఆర్‌బికెల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయింది. అర్హత ఉన్నప్పటికీ తమకు ఎందుకు అందజేయలేదని ప్రశ్నించినా అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో రైతులు వెనుతిరగాల్సిన దుస్థితి నెలకొంది.

నాయకుల సిఫార్సులకు పెద్ద పీట

ఉచిత మినీ కిట్ల పంపిణీలో మితిమీరిన రాజకీయ జోక్యంతో అర్హత కలిగిన రైతులకు అం ద జే య క ుండా ముందస్తుగా సిద్ధం చేసిన జాబితా ప్రకారం మినీకిట్లు అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చిన్న, సన్నకారు ఎస్సీ, ఎస్టీ రైతులకు పంపిణీ చేయాల్సి ఉండగా ఆ దిశగా వ్యవసాయ అధికారులు అడుగులు వేయలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కదిరిలో ప్రజా ప్రతినిధులు సూచించిన వారికే..

మున్సిపాలిటీతోపాటు రూరల్ మండల వ్యాప్తంగా అర్హత కలిగిన రైతులకు మినీ కిట్లు అందజేయకుండా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు గుట్టు చప్పుడు కాకుండా మినీ కిట్లను మార్కెట్‌లో అమ్మేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొందరికి మాత్రం ప్రజా ప్రతినిధులు సూచనల మేరకు వ్యవసాయ అధికారులు అందజేశారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో అర్హత కలిగిన రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులపై విమర్శలు గుప్పించారు.

నల్లచెరువులో వన్ మ్యాన్ షో.. :

మండలానికి 150 మినీ కిట్లను కేటాయించగా ఇదే విషయంపై వ్యవసాయ అధికారిని అడగ్గా వంద కిట్లు మాత్రమే వచ్చాయన్నారేడిఏ సత్యనారాయణను వివరణ కోరగా మండలానికి 150 కిట్లు కేటాయించామని తెలిపారు. 50 కిట్లు ఏమయ్యాయో వ్యవసాయ అధికారులే చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తెలుపుతున్నారు. నల్లచెరువులో ప్రజా ప్రతినిధి వన్‌మ్యాన్ షోగా వ్యవహరిస్తూ తాను సిద్ధం చేసిన జాబితా మేరకే మినీ కిట్లను అందజేయాలని ముందస్తుగా వ్యవసాయ అధికారులను ఆదేశించారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో ఆ ప్రజా ప్రతినిధి చూపించిన జాబితా మేరకే అధికారులు మినీ కిట్లను పంపిణీ చేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అర్హత కలిగిన రైతులు నష్టపోయారు. విషయం తెలుసుకున్న కొంత మంది రైతులు ఆర్‌బికెలు, మండల వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లి ప్రశ్నించగా వచ్చిన మినీ కిట్లు అయిపోయాయని, అధికారులు తెలిపారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అరకొర సాయం అందుతుందన్న గంపెడు ఆశతో ఉన్న తమకు ప్రజా ప్రతినిధులు అధికారులు తీవ్ర అన్యాయం చేశారని పలువురు రైతన్నలు ఆవేదనను వెల్లబుచ్చారు.

జిల్లా ఉన్నతస్థాయి అధికారులు విచారించి చర్యలు చేపట్టాలి :

కదిరి డివిజన్‌లో పక్కదారి పట్టిన మినీ కిట్లపై పూర్తి స్థాయిలో జిల్లా ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టి వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు.

అర్హత కలిగిన రైతులకు అందజేయాలి :

బడా సుబ్బిరెడ్డి.. రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి

ఉచిత మినీ వేరుశనగ కిట్లను అర్హత కలిగిన రైతులకు అంద జేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు సిఫార్సుల మేరకు మినీ కిట్లను అంద జేయడం సబబు కాదన్నారు. వ్యవసాయ అధికారులు స్పందించకుంటే ఆందోళన చేస్తామన్నారు.

ప్రభుత్వం చెప్పేదొక్కటి చేసేదొక్కటి :

జిఎల్.నరసింహులు (సిపిఎం పట్టణ కార్యదర్శి)

ప్రభుత్వం చెప్పేదొక్కటి క్షేత్ర స్థాయిలో చేసేది మరోలా ఉందని అర్హత కలిగిన రైతులకు ఉచిత మినీ కిట్లను ఎందుకు అంద జేయలేదో వ్యవసాయ అధికారులు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి జిఎల్.నరసింహులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన రైతులకు వ్యవసాయ అధికారులు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జగన్‌ను క్షమాపణ కోరు

నీ కొడుకును ఎమ్మెల్యేను చేస్తా

- తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం సిటీ, జూలై 11 ప్రభాతవార్త

గతంలో జెసి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబీకులపై చేసిన వ్యాఖ్యల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి క్షమాపణ కోరితే, తాడిపత్రి ఎమ్మెల్యేగా తాను తప్పుకుని జెసి ప్రభాకర్‌రెడ్డి కొడుకును ఎమ్మెల్యేగా చేస్తానని, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లపాటు జిల్లాలో రాజకీయాలు చేశామని చెప్పుకుంటున్న జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి దివాకర్‌రెడ్డిలు నేడు తమ వయస్సును కూడా మరిచి రానున్న ఎన్నికల్లో తాడిపత్రి టికెట్టు బిసిలకు ఇస్తారన్న భావనతో ఎంతో చిన్న వయస్సు ఉన్న నారా లోకేష్ కాళ్లు పట్టుకుంటున్నారంటే వారు ఎంతగా దిగజారి పోయారో తెలుస్తోందన్నారు. రాజకీయంగా నీకు, మీ కుటుంబానికి భవిష్యత్తు లేదని భావించే తలుపులు మూసి టీడీపీ నాయకుల కాళ్లు పట్టుకుంటున్నావని ప్రభాకర్‌రెడ్డి వైఖరిపట్ల ఎద్దేవా చేశారు. గతంలోవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నీవు ఎలా దూషించావో అప్పట్లో నీ గురించి సోషల్ మీడియాలో ప్రజలు ఏ విధంగా తిట్టారో గుర్తుకు చేసుకోవాలని సూచించారు. నీ కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం నీవు ఇంతలా దిగజార్లిన అవసరం లేదని, ముఖ్యమంత్రిని కలిసి క్షమాపణ కోరితే ఆయన కూడా పెద్ద మనస్సుతో నిన్ను క్షమిస్తారని, తాను ఎమ్మెల్యేగా తప్పుకుని నీ కొడుకును తాడిపత్రి ఎమ్మెల్యేగా చేస్తానని సూచించారు. వ్యవసాయ ఆధారిత భీమా తన చీనీ చెట్లకు వచ్చిందని జెసి ప్రభాకర్‌రెడ్డి ఎంతో బాధపడుతున్నాడని వాటికి భీమా మంజూరుకు ఇన్నేళ్ల వయస్సు ఉన్న చీనీ చెట్లకు ఇవ్వాలన్న నిబంధన ఎక్కడా లేదని పేర్కొన్నారు. అసలు వ్యవసాయం గురించి మీకేమి తెలుసని, ఏరోజైనా వ్యవసాయంచేశావా అని జేసి ప్రభాకర్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. గతంలో లిక్కర్ కేసులు, అక్రమంగా బనాయించింది జెసి కుటుంబీకులేనని, గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించిన చరిత్ర తనదని తనపై బనాయించిన లిక్కర్ కేసులు కూడా కొట్టి వేశారని గుర్తు చేశారు. గతంలో మా అన్న హత్య గురించి మాట్లాడుతున్నావని రానున్న ఎన్నికల్లో ఓడిపోతే నన్ను కూడా ఏదో చేస్తానంటున్నావని, నేను రాజకీయాలు పక్కన పెడితే ఎంత వరకైనా వెళ్తానని, టీడీపీలో నిన్ను సపోర్ట్ చేసే నేత ఒక్కరు కూడా ఉండరని, జెసి ప్రభాకర్‌రెడ్డిని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో నీకు ఓటమి అంటే ఏంటో చూపిస్తానని ఘాటుగా హెచ్చరించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యువగళం పాదయాత్ర ప్రజల ఆశీర్వాదాలతో

రెండు వేల కిలోమీటర్ల మైలురాయి చేరిక

- ఎవరు ఎన్ని అడ్డంకులు అడుగడుగునా సృష్టించినా యువగళం పాదయాత్ర ఆగదు
- యువగళం పాదయాత్రచరిత్ర పుటల్లో నిలిచిపోతుంది - టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

అనంతపురం, జూలై 11 ప్రభాతవార్త బ్యూరో

ప్రజల కోసం యువత కోసం యువగళం పాదయాత్ర నిర్వహించిన నారా లోకేష్ పాదయాత్ర మ ంగళవారం జులై 11 ప్రజల ఆశీర్వాదాలతో 2000 కిలోమీటర్లు మైలురాయి పూర్తి చేసుకుందని గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాక్షస పాన పోయి రాష్ట్ర అభివృద్ధి పాలన రావాలని ప్రజల కోసం యువత కోసం యువగళం పాదయాత్ర నారా చంద్రబాబునాయుడు కుమారుడు నారా లోకేష్ నిర్వహజంచిన పాదయాత్ర ఈ రోజుతో 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుందన్నారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూకులాలు మతాల మధ్య అనుసంధానాన్ని పెంచుతూ రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజలకు భరోసా ఇస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం యువగళం పాదయాత్ర చేస్తుంటే వైసీపీ నాయకులు లోకేష్ నడవగలడా అంటూ హేళన, ఎగతాలి చేశారని అయితే లోకేష్‌యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుని ముందుకు సాగిపోతోందన్నారు.

నారా లోకేష్‌తో పాదయాత్రలో పాల్గొన్న పిజెఆర్

సీఎంకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే పవన్ ప్రేలాపనలు

- భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు - దేశానికే ఆదర్శంగా సీఎం జగన్ పాలన

అనంతపురం సిటీ, జూలై 11 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే పవన్‌కళ్యాణ్ వాలెంటరీ వ్యవస్థపై ప్రేలాపణలు పేలుతున్నారని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని వేణుగోపాల్‌నగర్, రామ్‌నగర్, బుడ్డప్పనగర్‌లలో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాలలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిమాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ, అవినీతి రహిత సుపరిపాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యంతో సచివాలయ వార్డు వాలెంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కోవిడ్ వంటి విపత్తులో రాష్ట్రంలో వార్డు వాలెంటీర్లు అందించిన సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. నేడు ఇతర రాష్ట్రాల్లో కూడా వాలెంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ఆయా రాష్ట్రాలు రాష్ట్రంలో పర్యటిస్తు వార్డు/వాలెంటరీ వ్యవస్థను పరిశీలిస్తున్నారన్నారు. వీటన్నింటినీ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు వాలెంటరీ వ్యవస్థపై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. వాలెంటీర్లపై పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, వాలెటీర్లకు బేషరతుగా పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పకుంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ సందర్భంగా జగనన ్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఆర్‌డి మూర్తి, కమిషనర్ భాగ్యలక్ష్మి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, జెసిఎస్ కన్వీనర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కార్పోరేటర్లు నాగమణి, సుజాత, అనిల్‌కుమార్‌రెడ్డి, లీలావతి, జయమ్మ, సోని రమణలతోపాటు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

సిఎం ఆదేశాల మేరకు కల్పనకు ఆర్థిక సాయం

అనంతపురం కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 8వతేదీన కళ్యాణదుర్గం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్ద ప్రజల వినతులను స్వీకరించారు. వివిధ వర్గాల ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ వారు చెప్పే మాటలను శ్రద్ధగా ఆలకించి వారి సమస్యల పరిష్కారంపై తక్షణమే స్పందించారు. వెంటనే ప్రభుత్వం తరుపున బాధితులకు సాయం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలెక్టర్ ఎం.గౌతమికి ఆదేశాలు ఇచ్చారు. ఉరవకొండ మండల పెద్దకౌకుంట్ల గ్రామానికి చెందిన సిద్దయ్య గుండెజబ్బుతో మృతి చెందాడని, తమ కుటుంబానికి అండగా నిలవాలని సిద్దయ్య భార్య కల్పన ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకుంది. సిఎం ఆదేశాల మేరకు సిద్దయ్య భార్య కల్పనకు మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో 2 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ ఎం.గౌతమి అందచేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని ముఖ్యమంత్రి స్పందించారు. వితంతు కల్పన తనకు ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అలాగే తన పిల్లలకు మంచి విద్యాబోధన కొరకు గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కూడా ముఖ్యమంత్రిని కోరవడంతో దీనిపై స్పందించి తగిన సాయం చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

తమ కుటుంబాన్ని ఆదుకోవాలని సిఎంకు వినతిపత్రం అందచేస్తున్న కల్పన

బాధితురాలు కల్పనకు చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

బస్సు పునరుద్ధరణ కోసం వినతి

కెఎస్ఆర్టీసీ డివిజినల్ కట్రోలర్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ జులై 11 ప్రభాతవార్త : కర్నాటక సరిహద్దున ఉన్న మలపనగుడి గ్రామానికి కర్నాటక బళ్ళారి కెఎస్ఆర్టీసి అధికారులు బస్సు పునరుద్ధరించి విద్యార్థులు, ప్రజల రవాణా ఇబ్బందులు తొలగించాలని ఆ గ్రామస్థులు కెఎస్ఆర్టీసి బళ్ళారి డివిజినల్ కట్రోలర్‌కు వినతి పత్రం అందించారు. మంగళవారం ఆ గ్రామ విద్యార్థులు, ప్రజలు బళ్ళారి డివిజినల్ కట్రోలర్ అధికారిని కలిసి రవాణ పరమైన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి బస్సు పునరుద్ధరణకు సహకరించాలని కోరారు. గత వారం రోజుల వరకు బళ్ళారి డిపోనుండి మలపనగుడి మీదుగా కర్నాటక ప్రాంతాలు మెట్రికి, రాజాపురం, ఉబ్బలగండి, బన్నీగట్ట తదితర గ్రామాలకు బస్సు వెళ్తుండేదని ఆ బస్సును దారి మార్చి మెట్రికి మీదుగా నడుపుతుండడంతో మలపనగుడి తదితర ఆంధ్ర ప్రాంతాలకు చెందిన 100 మంది విద్యార్థులు బళ్ళారిలోని పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తిరిగి ఆ బస్సును మలపగనగుడి మీదుగా పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు.

అర్హులకు ధృవపత్రాలు పంపిణీ

పులకుర్తిలో లబ్దిదారులకు ధృవపత్రాలు అందిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ జులై 11 ప్రభాతవార్త : జగనన్న సురక్షతో లబ్దిదారులకు మేలు చేకూరడమే కాకుండా ఈ కార్యక్రమం రక్షగా నిలుస్తోందని వైకాపా మండల కన్వీనపర్ వన్నూరుస్వామి తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం పులకుర్తి, మడేనహళ్ళి గ్రామాల్లో సర్పంచులు గంగమ్మ, దొణప్పల అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ పాలనాధికారి బలరాంరావు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని సేవలు గ్రామాల్లోని లబ్దిదారుల ఇళ్ళవద్దకే చేరుతున్నాయని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అనంతరం ప్రజల ముంగిటకే పరిపాలన జగనన్ననతోనే సాధ్యమైందని ఆయన చెప్పారు. అర్హులైన అన్ని సామాజిక వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పాలనా పరమైన సేవలు అందిస్తూ ప్రజల సమస్యలను ఆయా శాఖల అధికారుల సమన్వయంతో అక్కడిక్కడే పరిష్కరించడం జరుగుతోందన్నారు. ప్రజలు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎన్నికల్లో మన రాష్ట్ర సి.ఎం. జగనన్నకు మేమున్నామన్న ధైర్యాన్నిచ్చి మీ ఓటుతో అండగా నిలువాలని ఆయన ఈ సందర్భంగా ఆయా సురక్ష కార్యక్రమాల్లో కోరారు. అధికారులు ఆయా గ్రామాల సురక్ష కార్యక్రమంలో 98 మంది లబ్దిదారులకు దృవీకరణ పత్రాలు మంజూరు చేశారు, ఈ కార్యక్రమంలో తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డి.టి. బసవకుమార్, కార్యదర్శి కృష్ణయ్య, మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు గంగమ్మ, శివలింగప్ప, యాదవ సంఘం అధ్యక్షుడు సురేష్‌యాదవ్, విద్యా కమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, వైకాపా నాయకులు పాటిల్ సందీప్‌రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వాఖ్యలపై వాలంటీర్లు ఆగ్రహం

- కంబదూరులో పవన్ కళ్యాణ్ దిష్టిబోమ్మ దహనం

పవన్ కళ్యాణ్ దిష్టిబోమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 11, ప్రభాతవార్త: ఏసీ వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు రగులుతున్నాయి. పవన్ కళ్యాణ్ వివాదస్పద వాఖ్యలను ఖండిస్తూ కంబదూరు మండల వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు,ప్రజా ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం వాలంటీర్లు మండల కేంద్రంలోని సచివాలయం -2 నుంచి వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి ప్యాకేజి స్టార్ గోబ్యాక్ అంటూ ప్లకార్డులు చేతబట్టుకోని నినాదాలు చేపట్టారు.అనంతరం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు,నాయకులు మాట్లాడుతూ ఒంటరి మహిళలు,వితంతు వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులుగా సమాచారం ఇస్తూన్నారన్న పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలకు నిరసన తెలుపుతు తప్పుబట్టారు.తమపై ఎటువంటి ఆధారాలు లేకున్న నిరాధార ఆరోపణలు చేస్తున్నారని వాలంటీర్లు మండిపడ్డారు.పేదల కోసం వాలంటీర్లు చేస్తున్న సేవలు పవన్ కళ్యాణ్ కళ్లకు కనిపించడం లేదు అంటూ ప్రశ్నించారు.వ్యవస్థను ఆయన నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.తక్షణమే పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చేప్పాలని వారు డిమిండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రైతు ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప,సచివాలయ కన్వీనర్లు మీ సేవా కుమార్, కిరణ్,ఈడిగ మారుతి,గోపి,రవి,రాజు,క్రాంతి కుమార్,లోకేష్,వాలంటీర్లు గిరి,మంజు, నవీన్, దాదు, పైయాజ్, ఫారుక్, గోఫి, హరికుమార్, శ్రీకల,నాగరత్న,సుధ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిసిలో రెగ్యులర్ నియామకాలు చేపట్టాలి

- ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి.గోపాల్

మాట్లాడుతున్న ఎంప్లాయిస్ యూనియ్ గౌరవ అధ్యక్షులు జి.గోపాల్ తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, జులై 11 ప్రభాతవార్త : ప్రభుత్వం ఆర్టిసిలో రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గోపాల్, ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు ముత్యాలప్ప డిమాండ్ చేశారు. ఆర్టిసి బస్టాండ్‌లోని గ్యారేజ్ ముందు ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవంను యూనియన్ నాయకులు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జి.గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఎంప్లాయిస్ యూనియన్ పతాక ఆవిష్కరణ చేసి కార్మికులతోకలిసి కేక్‌కట్‌చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1952లో ఆర్టిసి కార్పోరేషన్ ఏర్పడినప్పుడే ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భవించిందిఅన్నారు. 1952నుంచి 1981వరకు ఆర్టిసిలో ఏకైక యూనియన్‌గా కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమించిందన్నారు. 1953లో ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితంగా కార్మికులకు వీక్లీ ఆఫ్ సాధించిందన్నారు. అద్దె బస్సులపై ఆధారపడకుండా, ఆర్టిసి సొంత బస్సులను కొనుగోలు చేసి, రెగ్యులర్‌నియామకాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శిలు ఆదిశేషు, విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు మర్రిస్వామి, మాజీ డిపో కార్యదర్శి వేణుగోపాల్, గ్యారేజ్ మాజీ కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సీయం జగన్ కళ్యాణదుర్గం పర్యటన అపద్దాల సభ -ఉన్నం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉన్నం

బ్రహ్మసముద్రం జూలై 11 ప్రభాత వార్త, : సీయం జగన్ కళ్యాణదుర్గం పర్యటన అపద్దాల సభ అని మాజి ఎంయల్ఎ ఉన్నం హనుమంతరాయ చౌదరి అన్నారు. లోకేష్ పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా పాదయాత్ర సంఘీభావ యాత్రలో భాగంగా బ్రహ్మసముద్రం మండలంలోని భైరసముద్రం గ్రామం నుండి బ్రహ్మసముద్రం వరకు పాదయాత్రలో యువనేత మారుతీతో కలిసి సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్న ఉన్నం యన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులుఅర్పించిన అనంతరంమాట్లాడుతూ సీయంజగన్ కళ్యాణ దుర్గంపర్యటనలో అన్నిఅపద్దాలేచెప్పి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. 2024 ఎన్నికల్లో తెదేపా అత్యదిక సీట్లు సాదించి పాలన సాగిస్తుందని రైతు పక్షపాత ప్రభుత్వంఅని గొప్పలు చెప్పుకొంటున్న వైసీపి ప్రభుత్వం రైతులను వంచన చేసిందని అన్నారు రైతులకు ఇన్సూరెన్స్ పేరుతొ రైతులు ఒక ఎకరంలో ఒకరోజు కూలీలకుఇచ్చిన పరిహారంఇచ్చి వైసీపి రైతులను అదుకొంటుందని ప్రగల్భాలు పలకడం సమంజసం కాదని రైతుపైన కనికరం వుంటే ఎకరాకు 20 వేల చొప్పున పరిహారం అందించి రైతులను అదుకోవాలని డిప్యూటీ తహశీల్దార్‌కు వినతీపత్రం అందించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు మాజిసర్పంచ్ తిమ్మప్పచౌదరి,మాజివైస్ ఎంపిపి చిత్తప్ప ,గుండిగానిపల్లి నాగిరెడ్డి,సుబాన్,తదితరులు పాల్గొన్నారు.

తెదేపా గెలుపుకు పెద్దకొడుకులా శ్రమిస్తా ఉమా

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉమా

బ్రహ్మసముద్రం జూలై 11 ప్రభాత వార్త, : తెలుగుదేశం పార్టీ గెలుపుకు పెద్దకొడుకులా శ్రమించి కష్టపడతానని కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు అన్నారు. యువనేత లోకేష్ పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు అదేశాలమేరకు తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు అధ్యక్షతన బ్రహ్మసముద్రం మండలంలోని ఎరడికెర గ్రామం నుండి వేపులపర్తి రంగనాథస్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రలో కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని తెదేపా పార్టీకి మద్దతు తెలిపారు. అనంతరం ఉమా మాట్లాడుతూ ప్రజల్లో మన ప్రియతమ నేత చంద్రబాబు నాయుడు రాస్ట్రానికి ప్రజలకు చేసిన సేవలు ప్రజల నసులో నిలిచి వున్నాయని అన్నారు తెదేపా పార్టీ ప్రజలకు చేసిన మేలును ప్రజలు పర్చిపోరని అన్నారు 2024లో ప్రజలు కళ్యాణదుర్గంలో తెదేపాను 50 వేల మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు.

ప్రపంచ జనాభాదినోత్సవం సందర్భంగా పోస్టర్‌ల విడుదల చేసిన- డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం జూలై 11 ప్రభాతవార్త, : మండలంలోని హాస్పెటల్‌లో డాక్టర్ రాజేష్‌కుమార్ తన సిబ్బందితో కలిసి ప్రపంచ జనాభాదినోత్సవంను నిర్వహించి పోస్టర్‌లను విడుదల చేశారు.ప్రపంవచ జనాభా దినోత్సవం సందర్భంగా సిబ్బందికి పలుసూచనలు సలహాలు అందించి జనాభా నియంత్రణలో సిబ్బంది చేయాల్సిన పనులను సిబ్బందికి వివరించారు.

ప్రజల చేంతకే ప్రభుత్వ పాలన

ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజలకు సర్టిఫికేట్లను అందిస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం జులై 11 ప్రభాతవార్త, : ప్రజలచేంతకే ప్రభుత్వ పాలన అందించాలన్న సంకల్పమే జగన్‌అన్న సురక్ష కార్యక్రమం అని ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.మండలంలోని తీటకల్లు గ్రామంలో జగన్‌అన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు అవినాభావ సందర్భం ఏర్పడి ప్రజలకు అవసరమైన సేవలు వాలెంటీరు సచివాలయ సిబ్బంది సమన్వయంలో ప్రజలకు 11 రకాల సేవలు ప్రజల వద్దకేవెళ్ళి వారికి అవసరమైన సర్టిఫికేట్‌లను అందించాలన్న సంకల్పంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని ప్రజలు తమకు అవసరమైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ దాసానాయక్, తహశీల్దార్ బాలకిషన్,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

శెట్టూరు, జులై 11 ప్రభాతవార్త : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శెట్టూరులో వైద్యాధికారి డాక్టర్ తరుణసాయి ఆధ్వర్యంలో జనాభా నియంత్రణ గురించి గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. అధిక జనాభా వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితులు దుర్భరంగా తయారవుతాయని, ఎక్కువ మంది పిల్లలు ఉంటే లాభాల కన్నా నష్టాలే ఎక్కువని తెలిపారు. అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో శోభాలత, సూపర్‌వైజర్లు లీలావతి, సుమతి, హెల్త్ అసిస్టెంట్ జాన్‌సన్, ఫార్మాసిస్టు యామిని, ల్యాబ్ టెక్నీషియన్ మంజు, ఎఎన్ఎంలు సావిత్రి, చంద్రప్రభ, శాంతమ్మ, రోజా, చిట్టెమ్మ, ఉమ, సునీల, సుజాత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎంపిపి పెద్దన్న

బెలుగుప్ప, జులై 11 ప్రభాతవార్త : మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో సర్పంచు రామిరెడ్డి, ఎంపిపి పెద్దన్న చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. గత రెండు వారాల క్రితం ఈశ్వర్‌రెడ్డి, సువర్ణమ్మ ట్రాక్టర్ బోల్తాపడి చనిపోయిన వారి కుటుంబానికి కొడుకు, బిడ్డకు 8 లక్షల రూపాయలను చెక్కులను అందించారు. వారి చదువుల కోసం ప్రభుత్వమే భరిస్తుందని పిల్లలకు తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, భాస్కర్‌రెడ్డి, గోవిందరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపిపి పెద్దన్న

ప్రపంచ జనాభా దినోత్సవంపై ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బొమ్మనహాళ్, జులై 11 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉపకేంద్రాలలో, పిహెచ్‌సి పరిధిలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించినట్లు పిహెచ్‌సి డాక్టర్లు శ్రీలక్ష్మి, మల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ప్రజలు రాబోవు సీజనల్ రోగాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తం కావాలని తెలిపారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు పొలాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని తాగరాదని, డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు గృహాల వద్ద నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, దోమతెరలు వినియోగించుకోవాలని, ప్రజలు అప్రమత్తమైతే రోగాల నివారణ సులువు అవుతుందని వారు అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ విద్యార్థులతో పాఠశాల నుంచి పోలీస్‌స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎఎన్ శ్రీలత, సూపర్‌వైజర్ యుగంధర్, స్టాఫ్ నర్సు రోజా, హెల్త్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎల్‌డి శ్రీకాంత్, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి రైతులకు, గొర్రెలకు టీకాలు వేసిన పశువైద్యాధికారులు

టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

బెలుగుప్ప, జులై 11 ప్రభాతవార్త : మండల పరిధిలో అంకంపల్లి, గంగవరం గ్రామాల్లో పాడి రైతుల పశువులకు, గొర్రెలకు టీకాలు వేశారు. ఈ నందర్భంగా కళ్యాణదుర్గం ఉపనంచాలకులు శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ.. ఈ రెండు గ్రామాల్లో కలిసి గర్భకోశ వ్యాధులు కలిగిన పశువులకు టీకాలువేశామని, జనరల్ కేసులు 146, నట్టల నివారణ మందులు తాగించడానికి 137 పవువులకు, గొర్రెలకు మందులను తాగించారు. అదే విధంగా 307 పశువులకు గోమర్ల వ్యాధి నివారించడానికి మందులను పంపిణీ చేశారు. అందులో భాగంగా పాడి రైతులకు 50 కెజిలు కనిజ లవణ మిశ్రమమును, 30 లీటర్లు క్యాల్షియం టానిక్‌లు పాడి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ వెంకటేషులు కూడా పాడి రైతులకు గొర్రెల పెంపకం గురించి వచ్చిన రైతులకు సూచనలు, సలహాలను అందించారు. రేషన్‌కార్డు లేని వారికి 50 శాతం సబ్సిడితో పశువుల భీమా కల్పిస్తామని తెలిపారు. ఆర్‌బికె కేంద్రాల్లో 7 నుంచి 14వ తారీఖు వరకు వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగబాబు, మంజునాథ, గోపాలమిత్రలు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ అభివృద్ధికి తోడ్పాటు అందివ్వడం అభినందనీయం

మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ సంఘం నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జులై 11 ప్రభాతవార్త : నాయీబ్రాహ్మణ అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనియమని రైతు దినోత్సవం సందర్భంగా ఇన్సురెన్స్ ఇన్‌పుట్ సబ్సిడి విడుదల కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీఎం సభలో కళ్యాణదుర్గం మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆశీస్సులతో నాయీబ్రాహ్మణ కమిటీ హాలు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇవ్వడం పట్ల నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరుపున సీఎంకి, మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశ్మారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు మోహన్‌ప్రకాష్, యోగానంద, పట్టణ అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు జమునాత్, నాయీబ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు సురేంద్ర పట్టణ కమిటీ సభ్యులు ఆదిమూర్తి, లక్ష్మినారాయణ, వీరేష్, మంజునాథ తిమ్మప్ప హిమగిరి చాపిరి వెంకటేషులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువగళం జన గళంగా మారి ప్రకంపనలు సృష్టిస్తోంది

- లోకేష్ యువగళం పాదయాత్రకు సవిత సంఘీభావం

యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

పెనుకొండ, జులై 11 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జనగళంగా వారి ప్రకంపనలు సృష్టిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. మంగళవారం నారాలోకేష్ యువగళం పాదయాత్ర 2వేలకిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంఘీభావం తెలిపారు. అనంతరం టిడిపి కార్యాలయంలో చర్చా వేదిక ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా సవితమాట్లాడుతూ.. యువగళం పాదయా త్ర ప్రజల్లో భారీ స్పందన వస్తోందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేయకుండా 153 రోజుల్లోనే 50 శాతం లక్ష్యాన్ని అధిగమించడం లోకేష్ పట్టుదల, కార్యదీక్షకు నిదర్శనమని కొనియాడారు. నారాలోకేష్ యువతను ఉత్తేజపరుస్తూసామాన్యులకు చైతన్య పరుస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నారని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా లోకేస్ పాదయాత్ర 2వేలకిలోమీరట్లకు చేరుకోవడం అభినందనీయమన్నారు. యువగళం జనసునామీలో వైసిపికొట్టుకుపోవడం ఖాయమని లోకేష్ పాదయాత్రలో ప్రత్యర్థులు గిలగిలలాడుతునాన్రని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం జోష్యంచెప్పారు. ఈకార్యక్రమంలో మాధవనాయుడు, చంద్రమౌళి, మాజీజడ్పిటిసి వెంకటరమణ,మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాజీ సింగిల్ విండో ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి నారాయణస్వామి, మాజీ సింగిల్ విండో ఆంజనేయులు, మాజీఎంపిటిసినారాయణస్వామి, మాజీఎంపిపినరసింహులు, కురుబవాండ్లపల్లి మాజీ సర్పంచు సోము, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతనిధి మంజునాథ్, మాజీవైస్‌సర్పంచు సుబ్రహ్మణ్యం,త్రివేంద్రనాయుడు,బాబుల్‌రెడ్డి, మారుతి ప్రసాద్, వాసుదేవరెడ్డి, బాబయ్య, కోనాపురం సుబ్బు, ప్రసాద్, చిన్న పోతన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగేశ్వర్, బుసప్ప, వీరచిన్న, ఆదెప్ప, సోము, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీడీపీ నేతలు

ధనలక్ష్మీ రోడ్డులో డ్రైనేజి నిర్మాణం పనులు వెంటనే చేపట్టండి

-అధికారులకు వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు ఆదేశాలు

వ్యాపారులతో మాట్లాడుతున్న దృశ్యం

హిందూపురం, జులై 11 ప్రభాతవార్త : చాలా కాలంగా పట్టణంలోని ధనలక్ష్మీ రోడ్డులో రోడ్డు డ్రైనేజీలు తవ్వేసి అలాగే వదిలి వేయడంతో వ్యాపారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. స్థానిక వైసిపి కౌన్సిలర్ నాగేంద్రబాబు ఈ సమస్యను వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం ఉదయం ఆ ప్రాంతానికి వెళ్లారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా దీపికవేణు ఓపికగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమీషనర్ ప్రభాత్‌కుమార్, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని దీపికవేణు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కౌన్సిలర్లు, ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పవన్‌వి నీతిమాలిన వ్యాఖ్యలు

-ఖండించిన మున్సిపల్‌చైర్‌పర్సన్

మహిళా కమీషన్ నోటీసులు చూపుతున్న చైర్‌పర్సన్

హిందూపురం టౌన్, జులై 11 ప్రభాతవార్త : చంద్రబాబుతో ప్యాకేజీలకు అలవాటు పడిన వీకెండ్ పొలిటిషన్ పవన్‌కళ్యాణ్ వాలంటీర్లను ఉద్దేశించి నీతిమాలిన వ్యాఖ్యలు చేశారని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ తీవ్రంగా ఖండించారు. మంగళవారం పట్టణంలోని 19వవార్డు సచివాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా వాలంటీర్లతో కలిసి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కమీషన్ పవన్‌కళ్యాణ్‌కు జారీ చేసిన నోటీసులను ప్రదర్శించారు. కౌన్సిలర్‌గా కూడా గెలవలేని పవన్‌కళ్యాణ్ దమ్ముంటే రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలుపొందాలని సవాల్ చేశారు.

ప్రీ ఆడిట్‌తో పారదర్శకత

-జిల్లా ఆడిట్ అధికారి

ప్రీ ఆడిట్ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

హిందూపురం, జులై 11 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో నిర్వహించే ఖర్చుల చెల్లింపులో పారదర్శక కోసమే ప్రీ ఆడిట్ విధానం అమలు చేస్తున్నట్లు జిల్లా ఆడిట్ అధికారి వెంకటశివారెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈ మేరకు కమీషనర్ ప్రభాత్‌కుమార్‌కు సంబంధిత పత్రాన్ని అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పురపాలక సంఘాల్లో ఈ నెల 10 నుండి ఈ విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఏఓ శోభన్‌రెడ్డి, జెఏఓ మనోహర్, రాధిక, నరసింహమూర్తి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి జిల్లా బహిష్కరణ

హిందూపురం, జూలై 11 ప్రభాతవార్త :

మండలంలోని మిట్టమీదపల్లిలో సిద్దారెడ్డి అనే వ్యక్తి కర్ణాటక మద్యం విక్రయిస్తున్నాడన్న అంశంలో ఉన్నతాధికారుల సూచనల మేరకు జిల్లా బహిష్కరణ చేసిన ఎస్‌పి మాధవరెడ్డి. ఆరు నెలల్లో మూడుసార్లు కర్ణాటక మద్యం విక్రయాలు చేస్తూ సిద్ధారెడ్డి పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో అతని

03ATP11_03ATP11.qxd 11-07-2023 PM 11:05 Page 1

జయహో జనసేన..

- 3వ రోజు విజయవంతంగా జనసేన జయభేరికి జననీరాజనం - - కాయగూరల వీధిలో అపూర్వ స్పందన..
- ఇంటింటికీ వెళ్తూ ప్రజలను ఆప్యాంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ..
- అనంత అర్బన్ మేనిఫెస్టో వివరిస్తున్న అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్

అనంతపురం అర్బన్, జులై 11 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను వివరిస్తూ.. తాము అధికారంలోకి వస్తే అనంతనగరానికి ఏమి చేయబోతున్నాము రూపొ ందించిన మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ జనసేన అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ ఆధ్వర ంలోనిర్వహిస్తున్న జనసేన జయబేరి కార్యక్రమా నికి జననీరాజనం లభిస్తోంది. మంగళవారం పాతూరు కాయగూరల వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళుతూ టిసి. వరుణ్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుం టున్నారు. సమస్యల పట్ల అవగాహన, వాటి పరిష్కారాల పట్ల చిత్తశుద్ధి కలిగిన జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోనగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, రాప్తాడు ఇన్‌చార్జ్ పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు కిరణ్‌కుమార్, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారా యణ, నగర ప్రధాన కార్యదర్శిలు రొళ్ల భాస్కర్, మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శి లాల్‌స్వామి, మురళీ, వడ్డేవెంకటేష్, కేశవ, వెంకట రమణ, హిద్దూ, సల్మాన్, నజీమ్, మహేష్, వడ్డే పవన్, దేవరాయల విజ య్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనంత అర్బన్ మేనిఫెస్టో వివరిస్తున్న అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్

వైసీపీ పాలనకు ముగింపు పలుకుదాం

- సంఘీభావ యాత్రలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేస్తున్న యువగళం పాదయాత్ర మంగళవారానికి 2వేల కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామం నుంచి గురుగుంట్ల గ్రామం వరకు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలవబోతోందని ప్రతి కార్యకర్త, నాయకులు తెలుగుదేశం పార్టీని గెలిపించు కునేందుకు కృషి చేద్దామని, మరోసారి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. అనంతరం గురుగుంట్ల గ్రామంలో పెద్దమ్మ గుడి వద్ద పాదయాత్ర చేరుకున్న తర్వాత ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి రామ లింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, అనంతపురం పార్లమె ంట్ అధికార ప్రతి నిధి డేగల కృష్ణమూర్తి, ఆలం వెం కట నరసనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు మారుతినాయుడు, వెం కటేశ్వర్‌నాయుడు, వన్నూరు, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లా య ప్ప, మాసుల్ చంద్రమోహన్, బండి పరుశు రామ్, ఎం.ఆదినారాయణ, అనంతనేని చౌదరి, బెస్త నారాయణ స్వామి, దైవయత్నం, కోయగూర పెద్దన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, కాయల సురేష్ యాదవ్, నాగముని, బ్యాళ్ల సుదర్శన్, ముంతా వెంకటేష్, లోలూరు నారాయణస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి

కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి

సాధారణ ఎన్నికల్లో టిడిపి అఖండ విజయంతో అధికారం చేపట్టడం ఖాయం

- అనంత టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, జులై 11 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఆటంకాలు అవరోధాలు పోలీసుల భద్రత వైఫల్యం మధ్య నారాలోకేష్ 2వేల కిలోమీటర్లు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భ ంగా టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు స్వామిదాస్ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ నాయకులు మణికంఠ బాబు, మరూర్ గోపాల్, అశోక్ నగర్ శీను కుళ్లాయప్ప తదితర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో నిన్ను తిరగనీయం అని లోకేష్‌ని బెదిరించడం అందరికీ తెలుసు, మీ ఉడుత ఊపులకు బెదిరింపులకు భయపడం అని కుప్పం నుంచి పాదయాత్ర మొదలు పెట్టి నేటికీ 2వేల కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేయడంలో నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురయినా మైకు లాక్కున్న చివరకు నిలుచున్న స్టూలు లాక్కున్న తన లక్ష్యాన్ని పూర్తి చేయడంలో కేష్ నాయ కత్వంకు ఉదాహరణ అన్నారు. మొదలు పెట్టిన రోజు నుంచి ఈ రోజు వరకు వేలాది మంది లోకేష్‌తో నడవడం చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తడంతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రాబో యే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీసేందుకే ఉమ్మడి సౌరస్మృతి బిల్లు

- కామన్ సివిల్ కోడ్‌పై మండి పడ్డ సీపీఐ జిల్లాకార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 11 ప్రభాతవార్త బ్యూరో

ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీసేందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడని అందులో భాగంగానే దేశంలో ఉమ్మడి పౌరస్మృతి బిల్లు తెరపైకి తీసుకొస్తున్నాడని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జాఫర్ విలేకర్ల సమావేశం మాట్లాడారు. రానున్న వర్షాకాల సమావేశాల్లో పౌరస్మృతి బిల్లును చట్టసభల్లో ప్రవేశ పెట్టి ప్రయత్నం ముమ్మరంగా సాగిస్తున్నాడని ఏకరువు పెట్టారు. ప్రధాని మోదీని గద్దె దింపెందుకు ప్రతిపక్షాలన్నీ కలిసి బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో సమావేశమయ్యారని ఆ భయంతోనే మోదీ కుట్ర రాజకీయాలకు ఉపక్రమించారన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మత ఘర్షణషలకు బిజెపి ప్రభుత్వమే కారణమని ఈ మారణ కాండకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. దేశంలో ఇంతటి అరాచకాలు జరుగుతుంటే తమకేమి పట్టనట్టుగా ప్రదాని మోదీ, హోమ్ మినిస్టర్ అమిత్‌షా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి కామన్ సివిల్ కోడ్‌ను తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే వ్యతిరేకించిందని, ఏపిలో తెలుగుదేశం, జనసేన ఇతర ప్రతి పక్ష పార్టీలు సైతం దీన్ని పూర్తిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై రాబోవు రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రజా మద్దతును కూడగట్టి బిజెపి నిరంకుశత్వానికి తెరదించుతామని జాఫర్ అన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సచివాలయ వ్యవస్థ

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం పంచాయితీ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే పవన్ కళ్యాణ్ నిత్యం రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం అర్హులైన లబ్దిదారులకు ఆయన ధృవీకరణపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు గోపాల్‌రెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఎన్‌వి. నారా యణ, జిల్లా ఎస్టీ సెల్ ప్రదాన కార్యదర్శి రవికుమార్ నాయక్, గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నరసయ్య, చెన్నకేశవులు, వెంకట రమణ, రంగస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మికల, పట్నం శివయ్య, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

ఆర్‌బికెలలో రైతులకు అందుబాటులో ఎరువులు

- గుత్తి ఏడిఎ వెంకటరాముడు

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని ఆర్‌బికెలలో రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని గుత్తి ఏడిఎ వెంకటరాముడు పేర్కొన్నారు. మగళవారం ఆయన మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పిఎం కిసాన్, ఇకెవైసి పూర్తి చేయాలని, కౌలు రైతులకు అవగాహన కల్పించి కౌలు రైతుల కార్డులు మంజూరు చేయాలన్నారు. తద్వారా కౌలు రైతులకు కూడా రైతు భరోసా, పంట నమోదు చేయడానికి వీలుగా ఉంటుందన్నారు. మట్టి నమూనా పరీక్షలకు సంబంధించి మట్టి సేకరణ త్వరగా పూర్తి చేయాలని మండలంలో రెండు పొలం బడి కార్యక్రమాలు నిర్వహించబడుతుందని, కచ్చితంగా ప్రతి వారం పొలం బడి కార్యక్రమం నిర్వహజంచాలన్నారు. అనంతరం ఆయన చక్రాయుపేటలోగల స్వర్ణభూమి ఎరువుల తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్వేష్‌కుమార్, ఏఈఓ అక్కమ్మ, వ్యవసాయ సిబ్బంది ఉమాదేవి, ఆది, జయలక్ష్మి, రాజ ేశ్వరి, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బందితో మాట్లాడుతున్న గుత్తి ఏడిఎ

వాలెంటరీ వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన తెచ్చాం

- పసవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం - ఎంపిపి యోగేశ్వరి

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

వాలెంటరీ వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన తెచ్చామని ఎంపిపి యోగేశ్వరి పేర్కొన్నారు. పవన్‌కళాణ్ వాలెంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ నాయకులు, మండల పరిధిలోని వాలెంటీర్లు ధర్నా నిర్వహించి ఆర్టిసి బస్టాండ్ వద్ద పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాలెంటీర్లు ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారన్నారు. అటువంటి వారిని ఓర్వలేకనే పవన్ కళ్యాణ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ మాటలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఒక పార్టీ పెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా చంద్రబాబు ప్రయోజనాల కోసం పని చేస్తున్నాన్రని అన్నారు. ఇప్పటికేనా బుద్ధి తెచ్చుకుని వాలెంటీర్లకు క్షమాపణ చెప్పాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ రైతు విభాగం నాయకులు ఎన్‌వి.నారాయణ, రంగస్వామి, చెన్నకేశవులు, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమణ, గాండ్ల కార్పోరేషన్‌డైరెక్టర్ లక్ష్మినరసయ్య, గురుగుంట్ల సర్పంచు వెంకటరాముడు, వాలెంటీర్లు అనీల్‌కుమార్, సంజీవులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను కాలుస్తున్న వాలెంటీర్లు

సాంకేతిక సమస్యలతో ఉపాధ్యాయులకు ఆగిన జూన్ నెల జీతాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి

- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో దాదాపు సగం ఉపాధ్యాయుల జూన్ నెల జీతాలు ఇంకా విడుదల కాలేదని త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పొజిషన్ ఐడిలు లేక, 137 మందికంటే తక్కువ మంది ఉన్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేక పోవడం, కొన్ని మండలాల్లో ఎంఈఓ 1 పోస్టుకు ఎవరు జాయిన్ కాకపోవడం, 3-10 తరగతుల భోధనకు 117 జిఓ ద్వారా అదనంగా ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు కేటాయించిన దరిమిలా వారి కేడర్ స్ట్రెంత్‌కు సంబంధించిన వివరాలు డిఇఓల నుంచి డిటిఓలకు అందజేయడంలో జాప్యం వల్ల మొత్తం ఉపాధ్యాయుల్లో సగం మ ంది ఉపాధ్యాయులకు జూన్ నెల జీతాలు అందజేలదని వాపోయారు.

నగరాభివృద్ధికి ఇంజినీరింగ్ అధికారులు కృషి చేయాలి

- కమిషనర్ భాగ్యలక్ష్మి

అనంతపురం, జులై 11 ప్రభాతవార్త

అనంతపురం నగరాభివృద్ధికి ఇంజినీరింగ్ అధికారులు కృషి చేయాలని అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో కోరారు. అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల నివేదికలను పరిశీలిస్తూ పనులు పూర్తికి ఇంజినీరింగ్ అధికారులు క్రిందిస్థాయి సిబ్బందిపై, అదే విధంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ల పని తీరుపై నిరంతరం పర్యవేక్ష ణతో పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ సతీష్ చంద్ర, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఈలు రాంప్ర సాద్‌రెడ్డి, దక్షయాని, శేఖర్, ఏఈలు బాబావలి, ఉమామహేశ్వరి, శంకర్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాఊర్శీనోనీనవీ ఇమిఎనర్

సాఫ్ట్‌బాల్ నందు అంతర్జాతీయ పోటిలలో పాల్గొన్న క్రీడాకారులకు సన్మానం

ఎస్కేయూ, జూలై 11, ప్రభాతవార్త: సాఫ్ట్‌బాల్ నందు వివిధ కేటగిరిలలో అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్న ఆంధ్రప్రదే శ్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు సన్మాణ కార్యక్రమం సాఫ్ట్‌బాల్ అసోసియోషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు మం గళవారం స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఎస్ఎఎసి చైర్మన్, హర్షవర్ధన్ విసిఎండి, ఎస్ఎఎసి ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్ష వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాఫ్ట్‌బాల్ క్రీడా దినదినాభివృద్ధి చెందుతున్నదని పలు టోర్నమెంట్లలో జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధించిందని తెలిపారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ ఏపిలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం క్రీడా సౌకర్యలు, క్రీడా ప్రొత్సహకాలు కల్పించడంలో దేశంలోనే ముందుటుందని, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామిణ ప్రాంతాలలో దాగి ఉన్న నైపుణ్యమైన క్రీడాకారులను వెలుపలకు తీయాలనే ఉద్దేశంతో అక్టోబర్ రెండు నుండి ఆడుదామా ఆంధ్ర అనే పేరుతో ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహాస్తున్నామని దీనా ద్వారా గ్రామీణా ప్రాంతాలలో ఉన్న నైపుణ్య మైన టువంటి క్రీడాకారులను వెలుపలకు తీసి అంతర్జాతీయ క్రీడా కారులుగా తీర్చి దిద్దవచ్చని తెలియజేశారు. అంతర్జాతీయ క్రీడా ఆరులను ఎస్ ఎఎసి తరుపున శాలువా, క్రీడా దుస్తూలను, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో రాణించి గొప్ప క్రీడాకారులు కావాలని అభినందించారు. ఈ కార్యక్ర మంలో వెంకటేశులు సీఈఓ సాఫ్ట్‌బాల్ సాఫ్ట్‌బాల్ అసోసియోషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, సాంబశివరావు, సుబ్బారావు, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను సన్మాణిస్తున్న దృశ్యం

అరాచక పాలనకు చరమగీతం పాడదాం

నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 2 వేల కిలో మీటర్లు చేరిన సందర్భంగా సంఘీభావంగా రూరల్‌లో టిడిపి నాయకులు పాదయాత్ర, భారీగా పాదయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులు,కార్యకర్తలు.

అనంతపురం రూరల్, జూలై 11 ప్రభాతవార్త:

అరాచక పాలనకు చరమగీతం పాడి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకవద్దమని రాప్తాడు నియోజకవ్గం అనంత రూరల్ మండల టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 2 వేల కిలో మీటర్లు చేరుకున్న సందర్భంగా టిడిపి నాయకులు సంఘీభావంగా అనంత రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులోని నరిగమ్మ అమ్వఆరి గుడి నుంచి కక్కలపల్లి కాలనీ నందమూరినగర్ ప్రాథమిక పాఠశాల వరకు దాదాపుగా 3 కిలోమీటర్ల మేర పార్టీ శ్రేణులు పాదయాత్ర చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ కార్యకర్తలు నినాదాల మధ్య పాదయాత్ర ఉత్సహంగా పాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోను, రాప్తాడు నియోజక ్వర్గంలోను ఆరాచక పాలన సాగుతోందనిఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేయడం జరిగింద న్నారు. ఒక్క చాన్స్ అన్ని ప్రజలు వైకాపాకు అవకాశం ఇస్తే అధిక పన్నులతో ప్రజల నడ్డి విరుస్తు న్నారని, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని దీనిని ప్రజలందరు గమణించాలన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ జెండాను రాప్తాడు నియోజకవర్గంలో మళ్ళీ ఎగారవేసి నారా చంద్రబాబునాయుడు సిఎం, పరిటాల సునీత, ఎమ్మెల్యే, మంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మండల కన్వీనర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ మండల కన్వీనర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్‌లో టిడిపి నాయకులు పాదయాత్ర చేస్తున్న దృశ్యం

విజయవాడలో ఎమ్మెల్యే, ఎంపి కోర్టుకు హాజరైన టిడిపి నేతలు

అనంతపురం, జులై 11 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ నేతలు మంగళవారం విజయవాడలో ఎమ్మెల్యే, ఎంపి కోర్టుకి హాజరయ్యారు. రాష్ట్ర విభజన వద్దు-సమైక్యాంధ్ర ముద్దు అనే నినాదాలతో సమైక్యాంధ్రకు మద్దతుగా చేపట్టిన ఉద్యమ కార్యక్రమాలలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో 2013 అక్టోబర్ 4వ తేదిన అనంతపురం టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తుండగా, స్థానిక వైకాపా శ్రేణులు రెచ్చగొట్టి బనాయించిన అక్రమ కేసులకు సంబంధించి మంగళవారం విజయవాడలోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టుకు ఉమ్మడి అనంతపురం జిల్లా తేదేపా నేతలు హాజరయ్యారు. మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి, టిడిపి నాయకులు బుగ్గయ్య చౌదరి, ఆదినారాయణ, సరిపూటి రమణ తదితరులు ఉన్నారు.

కోర్టుకు హాజరైన టీడీపీ నాయకులు

20న ఫిజికల్ టెస్ట్

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాను గిరిజన విద్యార్థులలోని సామరా థ్యలను పదును పెట్టి జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు తర్పీదు, నైపుణ్యాలను మెరుగు పర్చు లక్ష్యంతో రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ బాలురు విభాగంలో ఈ పాఠశాలను క్రీడా విభాగంగా ఎంపిక చేయబడిందని పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ కె.ఆదినారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబాడి, కోకో, వాలీబాల్, హ్యాండ్ బాల్ వంటి విభాగాలలో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, పౌష్టికాహారం ప్రత్యేకంగా సమకూర్చి తరగతులు నిర్వహించబడునని ఆయన తెలిపారు. కావున ప్రస్తుత 6, 7, 8వ తరగతి చదువుతున్న ఆసక్తి గల బాలురు 20న ఉదయం 8 గంటలకు పాఠశాల ఆవరణలో జరుగు ఫిజికల్ టెస్ట్‌లకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9948100343, 9542655088కు సంప్రదించాలన్నారు.

నేడు ఖాళీ సీట్లకు కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలల్లో 5వ తరగతి ఖాళీ సీట్లను 2023 5వ తరగతి ప్రవేశ పరీక్ష హాజరై మెరిట్ లిస్ట్‌లో పేర్లు ఉండి మెసేజ్ అందుకున్న విద్యార్థినులకు 12న అనంతపురం రూరల్ మండల కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా డిసిఓ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ సెలక్షన్ లిస్టులోని అభ్యర్థుల ఎంపిక తర్వాత, మిగిలిన సీట్లు సుమారు 120 ఉన్నాయని, ఈ సీట్లను ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ హాజరైన విద్యార్థుళతో భర్తీ చేస్తామని తెలిపారు. సెకండ్ లిస్ట్ దాదాపుగా 25 మార్కులకు కట్-ఆఫ్ నిలిచినట్లు, ఆ తర్వాత ర్యాంకులు/మార్కుల వారితో సుమారుగా 120 సీట్లు భర్తీ తర్వాత కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. తక్కువ సీట్లు ఉండడం వల్ల హాజరైన వారందరికీ సీటు గ్యారంటీ లేదన్నారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా నగర తెలుగు మహిళలు ర్యాలీ

అనంతపురం అర్బన్, జులై 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్నటు వంటి పాదయాత్ర దిగ్విజయంగా సాగిపోతూ 2వేల కిలోమీటర్లు పూర్తి చేసినందుకు సంఘీభావంగా అనంతపురం ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ర్యాలీ చేయడం జరిగింది. సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలతో కార్యకర్తల నడుమ 42వ డివిజన్‌లో ర్యాలీ కొనసాగించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగు మహిళలు

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ జగనన్న లక్ష్యం

జగనన్న సురక్షలో వ్యవసాయ సలహ మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన ఆలమూరు సర్పంచ్

అనంతపురం రూరల్, జూలై 11 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షతో పేదలందరికి ప్రభుత్వ పథకాలు మరిన్నీ అందించడం జరుగుతుందని వ్యవసాయ సలహ మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, ఎంపిపి గుజ్జుల వరలక్ష్మి ఈశ్వరయ్య, అధికారులు తెలిపారు. అనంత రూరల్ మండలం ఆలమూరు పంచాయితీలోని సచివాలయంలో మంగళవార

అంగన్‌వాడీలను ప్రైవేటీకరణ చేసే కుట్ర మానుకోవాలి

- నిరసనకు మద్దతు పలికిన మాజీమంత్రి పల్లె, రాష్ట్ర సిఐటియు కార్యదర్శి నూర్‌మహమ్మద్

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నూర్‌మహ్మద్

మద్దతు పలుకుతున్నమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెదేపా నాయకులు

శ్రీసత్యసాయిజిల్లా ,జులై 11, ప్రభాతవార్త ప్రతినిధి:

గత 48 యేళ్ళుగా గర్భవతులు, బాలింతలు, పిల్లలు, బాలికల కు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలను ప్రైవేటీకరణ చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రను మానుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నూర్‌మహమ్మద్‌లు అన్నారు. 36 గంటల మహాధర్నాకు రెండవ రోజు దీక్షకు ముఖ్యఅతిథులుగా హాజరైన పల్లె, నూర్‌మహమ్మద్‌తో పాటు సిఐటియు మాజీ అధ్యక్షులు ఎం.ఇంతి యాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్, అంగన్‌వాడీ వర్కర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదే వి, తెదేపా నాయకులు బి.రామాంజినేయులు, మహమ్మద్ రఫి, సామకోటి ఆదినారా యణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, అంగన్‌వా డీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా ఎక్కువ వేతనా లు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకా రం గ్రాట్యుటీ ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అంగన్‌వాడీలకు కేంద్ర ప్రభు త్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని, హెల్పర్లకు వయో పరిమితి 50 యేళ్ళకు పెంచి ప్రమోషన్లో రాజకీ యజోక్యం అరికట్టాలన్నారు. 500 జనాభాదాటిన మినీ సెంటర్లను మేయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇచ్చి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పిం చాలన్నారు. అంగన్‌వాడీ విద్యను బలోపేతం చేసి పిల్లలకు యూని ఫాం, అమ్మ ఒడి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాల న్నారు 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చి వెంటనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్క రిస్తామని మాజీమంత్రి పల్లె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పి శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాబు న్నీసా, కోశాధికారి సిఎస్ దేవి, నాయకులు సాంబశివ, ఇంతియాజ్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ జగనన్నతోనే సాధ్యం

- గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల - రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆర్బికే కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల,జూలై 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండాపురంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.తోలుత ఎమ్మెల్యే శంకరనారాయణ,మండల ప్రజా ప్రతినిధులు అధికారులు, వైకాపా నాయకుల సారధ్యంలో శివరాంపురం గ్రామం నందు నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు..అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడప గడపకు వేళ్లి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి కుల మత పార్టీలక తీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వివరిస్తూ ఇంకా ఎవరి కైనా పథకాలు అందలేదా,ఏ కారణాల చేత అందలేదో అడిగి అక్కడికి అక్కడే అధికారులతో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్య మంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా ఆమలు చేస్తున్నారని,ఎన్నికల్లో ఇచ్చిన హామిలలో 99 శాతం పైగా నెరవేర్చ డంతో పాటు ఇవ్వని హామిలను సైతం అమలు చేస్తూ పేదలపై చిత్తశుద్ధిని నురూపించుకున్నారు.ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరా లన్నదే ముఖ్య మంత్రి ఆశయమని ,ఇ లాంటి సంక్షేమ పథకాలు అంది స్తున్న ముఖ్యమ త్రి జగన్మో హ న్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేసు కోవాల్సిన అవసరం మన పై ఉందని,అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నరు ఆశీర్వదించి వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని రగామ ప్రజలను కోరారు. అలాగే కొండాపురం సచివాల యం నందు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే శంక ర నారాయణ ముఖ్య అతిథులగా పాల్గొని ప్రజలకు అవసరమైన వివిధ రకా ల ధృవికరణ పత్రాలను అబ్ది దారులకు పంపిణి చేశారు.ఈ కాకయక్రమంలో జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, అగ్రి అడ్వైజర్ చైర్మన్ పోతుల రామకృ ష్ణ రెడ్డి,సర్పంచ్ అనిత వెంకట రమణ, ఎంపిటిసి సునంద జయచంద్రారెడ్డి, గోవిందరెడ్డి, ఆచారి, నాగార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కసిరెడ్డి నరసిం హరెడ్డి (సమర),సర్పంచ్‌లు జరోజ నాగేనాయక్, మండల కన్వీనర్ లక్ష్మినర సప్ప, సిబ్బంది, వాలం టీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

189వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

లబ్దిదారులకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, జూలై 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని దేవిరెడ్డిపల్లి, డి.రమణప్పగారిపల్లి, ఉప్పార్లపల్లి, వి.రమణప్పగారిపల్లి, తేరన్న గారిపల్లి, పెద్దయల్లంపల్లి, వనంవారిపల్లి,చిన్నపల్లోళ్ల పల్లి, గురోజువాండ్లపల్లి, సంజీవ్‌పల్లి గ్రామాలలో మంగళవారం అడుగడుగున జన నీరాజనాల నడుమ కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ప్రజలు గజమాలతో సత్కరించి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరిం చదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తలమర్లవాండ్లపల్లి గ్రామ సచి వాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నప్పటి నుండి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని రెండిం టిని రెండు కళ్లుగా భావించి రెండిం టిని సమానంగా అమలుప రుస్తున్నారన్నారు. గతంలో ఎన్న డూ ఎప్పుడూ చేపట్టనటు వంటి సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టి దివంగత మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కంటే రెండడుగులు ముందుకేసి వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైఎస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి స్టేట్ డైరెక్టర్ శంకర్, ఎంపిటిసి జొన్న సుజాత, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ నాగభూషణ, డైరెక్టర్ ఆది మూర్తి, ఆలయ చైర్మెన్ దేవ రింటి భాస్కర్‌రెడ్డి, జేఏసి సెల్ కన్వీనర్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, వైసిపి నాయకు ు సోమిరెడ్డి, పొలం మాధవరెడ్డి, మంజునాథ నాయుడు, చిన్నపల్లి, హరి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబు జపం చేయకపోతే నిద్ర రాదా

- బాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు - గ్రామ స్వరాజ్యాన్ని తుంగలో తొక్కిన జగన్ సర్కార్

- రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన వైకాపా - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి, జులై 11 ప్రభాతవార్త

చంద్రబాబు జపం చేయకుంటే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులకు నిద్ర రాదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. మంగళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి స్థానిక ఎమ్మెల్యేకు లేదన్నారు. పవన్‌కళ్యాణ్ వాలెంటీర్లను విమర్శిస్తే రెండు పార్టీలకు సంబంధించిన విష యంపై మాట్లాడుకోకుండా చంద్రబాబును ఎందుకు విమర్శించారని ప్రశ్నిం చారు. బాబు జపం చేయకపోతే మీకు నిద్ర రాదా అని ఆరోపణలు గుప్పించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధిగా ప్రజలకు మీరు ఏం చేశారో తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆసుపత్రి యజమానిగా వైద్యునిగా ఒక రోగికైనా చేయి పట్టుకుని వైద్యం చేశావా అని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో ఏ వాలెంటీర్ మందులు ఇచ్చిన దాఖ లాలు లేవని గుర్తు చేశారు. వైసీపీ నాయకులకు కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లా డుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలుగు రాష్ట్రాల్లో పర్యటించినప్పుడు ప్రధానమంత్రికి జగన్ దత్తపుత్రుడని మాట్లాడిందని గుర్తు చేశారు. ఎవరికి ఎవరు దత్తప త్రుడో ఆలోచించుకోవాలని హితవు పలికారు. నేరాల గురించి మాట్లాడే ప్రజా ప్రతినిధి గొడ్డలి గురించి మాట్లాడితే బాగుంటుందని తెలి పారు. నేరాల గురించి మాట్లాడే కనీస అర్హత అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు ఉండదని తెలిపారు. రాజకీయ వ్యవస్థను పూర్తిగా వైకాపా పార్టీ భ్రష్టు పట్టి ంచిందని ఆరోపించారు. 9 నెలల తర్వాత మీ పరిస్థితి నియోజకవర్గంలో మీ పార్టీ పరిస్థితి ఏమిటో అవగాహన తెచ్చుకుని అప్పుడు మాట్లాడితే మీకు ఒక అర్థం ఉంటుందని స్థానిక ప్రజా ప్రతిని ధులను ఉద్దేశించి విమర్శిం చారు. వైకాపా ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతు న్నారన్నారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం రావాలన్న ఆలోచనకు రాజ్యాంగంలో రాస్తే ఆ రాజ్యాంగాన్నే వైకాపా సర్కారు తుంగలో తొక్కుతోందని విమర్శించారు. అనవసరంగా చంద్రబాబునా యుడును మాట్లాడితే పదింతలు మాట్లాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

నేను వింటాను స్వామి

- సాయిసన్నిధిలో సౌత్‌ఆఫ్రికా సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రశాంతి నిలయంలో దక్షిణాఫ్రికా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

పుట్టపర్తి, జులై 11, ప్రభాతవార్త

మీ మాట వింటాం స్వామి...మీరు చూపిన మార్గంలో నడుస్తాం స్వామి... అంటూ సౌత్ ఆఫ్రికా దేశానికి చెందని సాయి విద్యార్థులు సాంస్కృతిక, నృత్య నాటికలు భక్తులను కనువిందు చేశాయి. మంగళవారం ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభామందిరంలో సౌత్‌ఆఫ్రికా, వివిధ దేశాల అశేష భక్తజనం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికాకు చెందిన విద్యార్థులు ఆ దేశ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా నాటక ప్రదర్శనలు ఇచ్చారు. 'ఐ హియర్ యు స్వామి' అన్న అనే నాటిక ప్రదర్శనతో భక్తుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. ఆరు దుర్గుణాల బారిన పడుకుండా మానవతా విలువలకు కట్టుబడి పర్యావరణాన్ని కాపాడుకోవాలనే ఇతివృత్తంతో కూడిన సందేశాత్మక ప్రదర్శన ఇచ్చారు. అనంతరం దక్షిణాఫ్రికా సత్యసాయి సంస్థల నేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సురేష్ నందలాల్ నందలాల్ బాబా అవతార విశేషాలు, స్వ అనుభావాల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ భక్తులకు బహుమతులు, ప్రసాదాలు అందజేశారు.

అలా ఇలా ఎలా పాట విడుదల చేసిన లారెన్స్

పాట విడుదల చేస్తున్న లారెన్స్

హిందూపురం టౌన్, జూలై 11 ప్రభాతవార్త

హిందూపురంకు చెందిన కొల్లకుంట నాగరాజు నిర్మించిన అలా ఇలా ఎలా సినిమా ఈ నెల 21న విడులవుతున్న సందర్భంగా చిత్రంలోని ఒక పాటను చెన్నైలో ప్రముఖ నృత్య దర్శకుడు లారెన్స్ చేతుల మీదుగా విడుదల చేశారు. నిర్మాత కొల్లకుంట నాగరాజు, హీరో శక్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌ను లారెన్స్ అభినందిస్తూ ఈ సినిమా ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

పవన్‌కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలి

- భారీ ర్యాలీలో వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు డిమాండ్ - దిష్టిబొమ్మ దగ్ధం, పోలీసులకు ఫిర్యాదు

నిరసన ర్యాలీలో పాల్గొన్న ఇన్‌చార్జ్ దీపికవేణు

ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

హిందూపురం, జూలై 11 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలోని వాలంటీర్ల వ్యవస్థను ఉద్దేశించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమా రం రేపుతున్నాయి. ఈ క్రమంలో హిందూపురం వాలంటీర్ల అసోసియేషన్ పెద్దఎత్తున నిరసన ర్యాలీ చేపట్టగా మద్దతుగా వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు పాల్గొన్నారు. ప్లకార్డులు చేతబూని ఆర్‌అండ్‌బి అతిథిగృహం నుండి వాలంటీర్ల ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. అనంతరం పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను మహిళా వాలంటీర్లు చెప్పులతో కొడుతూ తదుపరి దగ్ధం చేశారు. అక్కడి నుండి ఒన్‌టౌన్ పోలీ సుస్టేషన్‌కు చేరుకుని సిఐ ఈరన్నకు లిఖితపూర్వకంగా ఫిర్యా దును దీపికవేణు అందచేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంలో రాత్రనక పగలనక కష్టపడి పనిచేస్తున్న వాలంటీర్లను నీచంగా కించపరిచి పవన్‌కళ్యాణ్ మాట్లాడారని ధ్వజమెత్తారు. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని లేనిచో ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు, మండలాల నుండి సర్పం చులు, ఎంపిటిసిలు, నాయకుల వేణురెడ్డి, ఆనంద్‌రెడ్డి, హనుమంతరెడ్డి, శ్రీరామరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాలోకేష్ పాదయాత్ర చారిత్రాత్మకమైంది

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - జన సంద్రమైన సంఘీభావ యాత్ర ।- అర్బన్ పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగిన వైనం - కార్యకర్తల ఉత్సాహం మధ్య కోలాహలంగా సంఘీభావ యాత్ర

సంఘీభావ యాత్రలో ప్రభాకర్ చౌదరి టీడీపీ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం అర్బన్, జులై 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చారిత్రాత్మకమైనదని, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కార్యకర్తల కోలాహలం మధ్య అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ శాసనస భ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి సంఘీభావ యాత్ర ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర 2వేల కిలోమీటర్ల మైలురాయి దాటిన సందర్భంగా చేపట్టిన పాదయాత్రలో పార్టీ నాయకులు కార్యకర్తలతో రోడ్లన్నీ నిండిపోయాయి. కోర్టు రోడ్డు మీదుగా, టవర్‌క్లాక్, ఆర్ట్స్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహం వద్ద వరకు పాదయాత్ర సాగింది. ఆర్ట్స్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ పాదయాత్ర చారిత్రా త్మకమైనదని కొనియాడారు. నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగం గా ఇప్పటికీ రెండు వేల కిలోమీటర్లు పూర్తయిందని, ఉమ్మడి రాష్ట్రాలలో ఎవరు చేయనటువంటి సుదీర్ఘ పాద యాత్ర చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా తెలుగుదేశం పార్టీ విధానాలను చాటి చెబుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పాదయాత్ర సాగుతుందన్నారు. ఇది సాహసోపే తమైన చర్యగా అభివర్ణించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఎత్తిచూపుతూ పాదయాత్ర ముందుకు సాగుతోందని, ప్రజలు ఎక్కడికి వెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారని, గతంలో జగన్‌మో హన్‌రె డ్డి పాదయాత్ర శుక్ర, శనిత, ఆదివారాలు సెలవు దినాలుగా సాగిం ని, ప్రస్తు తం నారా లోకేష్ పాదయాత్ర సుదీర్ఘంగా సాగుతోంది ఈ యాత్ర చారిత్రాత్మకమైనదన్నారు.

సైకో ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం : నియోజకవర్గ పరిశీలకులు రమణారెడ్డి

.సైకో ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రమణారెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రకు వేలాదిగా జనాలు తరలి వచ్చారని మైనార్టీలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారన్నారు. జగన్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, నారాలోకేష్ పాదయాత్రకు ఎన్నో అడ్డంకులు సృష్టించారన్నారు. మొక్కవోని దీక్ష, ధైర్యంతో రెండు వేల కిలోమీటర్లు సునాయాసంగా పూర్తి చేసుకున్నారని, మరో రెండు వేల కిలోమీటర్లు కూడా పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులతోపాటు సాలార్‌బాషా, శ్రీధర్‌చౌదరి, గౌస్‌మొహిద్దీన్, గంపన్న, బాంబేడయింగ్ నాగన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, అనుబంధ కమిటీల నాయకులు, మాజీ కార్పోరేటర్లు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస రాజ్యాన్ని తరిమి కోట్టడానికి సిద్ధం కండి

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి - యువగళంకు సంఘీభావంగా పాదయాత్ర

పాదయాత్ర దృశ్యం

తహశీల్దార్ కార్యలయం వద్ద ధర్నా

అమరాపురం,జూలై 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని విరపసముద్రం నుండి అమరాపురం తహశీల్దార్ కార్యలయం వరకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోన్న తరుణంలో సంఘీభావంగా 10 కిలోమిటర్ల పాదయాత్రను మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యములో మంగళవారం భారి ఎత్తున టీడీపీ నాయకులు,కార్యకర్తలు విచ్చేసి పాద యాత్ర చేశారు.ఇందులో విరుపసముద్రం నుండి అమరాపురం వరకు డబల్ రోడ్డుపనులు నిలచిపోయి మూడు సంవత్సలు అయినందున కంకర తెలిన దుస్థితిని పరిశీలించారు.నియోజకవర్గ పరిశీలకులు పార్థసారదిరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిలు పాల్గొన్నారు.విరుపస ముద్రం,వీరాపురం, తమడేపల్లి గ్రామాలలో మహిళలు పాదయాత్ర చేస్తున్న గుండుమల తిప్పేస్వామికి హరతులతో స్వాగతం పలికి అనంతరం తహశీల్దార్ కార్యాల యం వద్ద తెలుగుదేశం పార్టీ నాయ కులు,కార్యకర్తలు రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్న నిర్వహించారు.ఈ సందర్భంగా గుండుమల మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస రాజ్యాన్ని తరిమి కోట్టడానికి సిద్ధం కావాలని టీడీపీ నాయ కులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.విరుఎ సముద్రం రోడ్డు నిర్మాణంనకు 30 కోట్లు టీడీపీ ప్రభుత్వం మంజూరు చేస్తే అదేసమయంలో ఎన్నికలు వచ్చాయని అనంతరం వైకాపా ప్రభుత్వం రావం ద్వారా కోత్త కాంట్రాక్టర్ టెండర్ తెప్పించుకోని పనులు ప్రారంభించాలని స్థానిక వైకాపా ప్రజా ప్రతినిది కమిషన్లకు డిమాండ్ చేయడంతో పనులు ఆగిపోయినట్లు ఆయన ఆరోపించారు.కంకర తెలిన ఈ రోడ్డు ప్రమాధంలో అనేక మంది గాయాలపాలై కొందరు మృతి చెందిన ఈ ప్రభుత్వంలో గాని,ఎమ్మెల్యేలో గాని చలనం రాలేదన్నారు.అమరాపురం మండలం సోంత మండలంగా చేప్పుకొనే ఎమ్మెల్యే ప్రజల కోసం విరపసముద్రం రోడ్డు పనులను పూర్తి చేయాలని ఈయన డిమాండ్ చేశారు.పుల్లికుంట రోడ్డు నిర్మాణం కూడా కాంట్రాక్టర్‌కు అడ్డుతగలి నేటికి కూడా గుంతలమయంగానే మిగిలిందని ఆయన పేరోకన్నారు.ప్రజల కోసం టీడీపీ ఎల్లవేళలా పోరాటం చేస్తుందని తెలిపారు .రాష్ట్రంలో ముఖ్య మంత్రి గాని,ఎమ్మెల్యేలు గాని పోలీసులు లేనిదే బయటకు రారన్నారు.పార్థసారదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో జగన్ పాలన అవినీతిలో కూరుకుపోయిందన్నారు.డాక్టర్ శ్రీనివాస మూ ర్తి మాట్లాడుతూ నియోజక వర్గంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో గుండు మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వందలాది కిలోమిటర్ల రోడ్లు కవ్వర్టులు, జాతియ రహదారి నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. మండల పరిధిలో గణేష్,మాజి జడ్పిటిసి నరసింహమూర్తి,శివరుత్రప్ప మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులకు మరియు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతి ఇచ్చిన పనులు పూర్తి కాలేదన్నారు.అనంతరం తహశీల్దార్ రమేష్ బాబుకు వినతి సమర్పిం చారు.ఈ కార్యక్రమం నందు కన్వీనర్ గణేష్,మాజి జడ్పిటిసి నరసిం హమూర్తి,శివరుద్రప్ప,మాజి ఎంపిపి కృష్ణమూర్తి,మండల ప్రధాన కార్యదర్శి గౌదనకుంట జయరామప్ప, మల్లికార్జున,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మంజు నాథ్, ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు జయకు మార్,డాక్టర్ కృష్ణ మూర్తి,మనోహర్, మద్దనకుం టప్ప,లక్ష్మినారాయణ, రవి,రాష్ట్ర బీసి సాదికారిక సభ్యులు దాసరి రవి,నగో నపల్లి మంజునాథ్,మాజి ఎంపిటిసి చంద్రప్ప, గురుసిద్దప్ప, రామిరెడ్డి, యువ నాయకులు శివకుమార్ యాదవ్, రామచంద్ర, చంద్రశేఖర్ గౌడ్,ధనుంజయ, లోకేష్,రఘు, కృష్ణమూర్తి, యంజా రప్పలు సాల్గొన్నారు.

వైకాపా నుండి టీడీపీలోకి చేరిక : మండల పరిధిలో విరాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు మాజి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో సుబ్బరాయప్ప,రాజు, రవి,రమేష్, సాగర్,గోపిలు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మహిళలంటే పవన్‌కళ్యాణ్‌కు గౌరవం లేదు

- వాలెంటీర్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలి - మంత్రి ఉషాశ్రీ చరణ్

మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం టౌన్, జులై 11 ప్రభాతవార్త

మహిళలంటే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు గౌరవం లేదని రాష్ట్ర స్త్రీ, శిశు